
# ఆడ మనసు

జయశ్రీ



అప్పుడే వచ్చిన ఉత్తరాన్ని చదివి ముఖం చిట్లించుకుంది మంజుల. విసురుగా టేబిల్ మీద పడేసి వంటింట్లోకి వచ్చింది.

ఊ....! ఈవిడగార్ని ఎవర్రమ్మని వ్రాశారు. తన్ని చూడాలని వుందట. చూడకపోతే ఏం ముంచుకుపోతుందో. రావద్దు అని వ్రాస్తే? ఛ. ఛ. వస్తేవచ్చింది నాల్గురోజుల కోసం నేనెందుకు దానికి శత్రువు అవటం? ఎల్లుండే పదో తేదీ! ఎల్లుండే వస్తుంది. వంటింట్లోంచి మళ్ళా వచ్చి తడి చేతుల్ని చీర కొంగుతో తుడ్చుకుంటూ గదిలోకి వచ్చి మంచం మీద వాలింది.

మంజుల, సుజాత ప్రాణస్నేహితులు.

మంజుల కంటే సుజాతే చాలా అందమైంది. ఎదుటి మనుషుల్ని తన అందంతో ఏమైనా చెయ్యగలదు. ప్రతి రోజూ స్కూలుకు వెళుంటే దారినపోయే వారందరూ ఆగి మరీ సుజాతను నిలువునా చూసేవారు. తను సుజాతలా వుంటే ఎంత బావుండేది? మగవాళ్ళంతా సుజాత వైపే చూస్తూవుంటే ఎంత గర్వంగా చూసేది! సుజాత పూర్వజన్మలో ఏం పూజచేసిందో! అందాన్నంతా నింపుకుని పుట్టింది.... అని ఎన్నోమార్లు అనుకుంది మంజుల.

ఒకసారి....

అది మంజుల పెళ్ళి రోజు. ఎంతో ఆనందంతో, సంతోషంతో ముగిసి పోవలసిన పెళ్ళి రోజు బాధగానూ, సగం దుఃఖంతోనూ ముగిసింది. అదంతా సుజాత పెళ్ళికి రావటం వల్లనే జరిగింది. మంజుల భర్త సుజాతను కన్నార్పకుండా చూడటం మంజులకు తల తీసినంత పనైంది. పెళ్ళి ఇంకా పూర్తికానేలేదు ఈ పాపిష్టిదాని వలన ఇలా జరిగింది. ఇది రాకపోయినా బావుండేది_ సుజాతను ఎన్నో తిట్టుకుంది.

ఆ రోజంతా మంజుల సుజాతతో మాట్లాడకపోవటం చూసి సుజాత మరొక్క క్షణంకూడా అక్కడ వుండలేకపోయింది. రాత్రికి రాత్రే వెళ్ళిపోయింది. పెళ్ళయినవరుసగ రెండ్రోజులు మంజుల భర్త ఆవిడేది? అప్పుడే వెళ్ళిపోయిందేం? అని అడగటం మంజులకు గుండెలు పిండినట్టుఅయ్యేది. అంత కోపాన్నీ దుఃఖాన్నీ గుండెల్లో దాచుకుని తనివితీరా ఏడ్చింది. రాను రానూ ఆ విషయాన్ని పూర్తిగా మరచిపోయింది. అలా రెండేళ్ళు గడిచాయి. అప్పటినుంచి ఇద్దరికి ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు.

హఠాత్తుగా ఈ రోజు సుజాతనుంచి ఉత్తరం వచ్చింది. కాని మంజులకు మాత్రం సుజాత రాక ఎంతమాత్రం ఆనందం కల్గించలేదు. పైగా క్షణం క్షణం జరిగిపోతుంటే భయంకరంగా వుంది.

"మంజూ, మంజూ" అంటూ విన్పించిన పిలుపుకి వెంటనే మంచం మీదనుంచి లేచి బయటకు వచ్చింది.

తలుపుతీసి లోపలకు వస్తుంటే చంద్రం అడిగాడు_

"అదేం. అలా వున్నావ్? ఒంట్లో బాగా లేదా?" అని. అతని మొహంలోకి చూడకుండా "బాగానేవుంది" మెల్లగా అనేసి వంటింట్లోకి వచ్చేసింది. ఫ్లాస్కులోని కాఫీ కప్పులోపోసి గదిలోకి తీసుకువచ్చింది. అప్పటికే అతను బట్టలు మార్చుకుని మొహం కడుక్కుని వచ్చాడు. మంజుల చేతిలోని కాఫీకప్పు అందుకుంటూ :



"మహిషాసుర మర్దని"

చిత్రం : జి. వి. రమణ, సూర్యాపేట

"చెప్పాలి! ఎందుకలావున్నావ్?" అని మళ్ళీ అడిగాడు.

"అబ్బ! ఏం లేదని చెప్తుంటే మిక్కాడూ?"

ఎంత శాంతంగా జవాబు చెప్పాలనుకున్నా మంజులకు సాధ్యం కాలేదు. చాలా రోజులైంది చంద్రంతో అంత కఠినంగా మాట్లాడి. గదిలోంచి బయటికి వస్తూంటే చీరకొంగు పట్టుకుని ఆపాడు.

"బట్టలు మార్చుకో సినిమాకెళ్దాం...." అనేసి అతనూ బట్టలు మార్చుకోసాగాడు. సినిమాకు వెళ్ళాలన్నా ఈ సమయంలో ఎంతమాత్రం ఇష్టం లేకపోయింది మంజులకు. కాని నిముషంలో అతనుబట్టలువేసుకుని తయారుగా నిల్చుంటే నేను రాలేను అని అనటానికి ధైర్యం చాల్లేదు.

* * *

దారిమధ్యలో అతనే ఏవేవో చెప్తున్నాడు. అతనడిగే కొన్నిటికి మాత్రం "వూఁ" కొడుతోంది. ఎలాగో సినిమా చూసిందికాని మనసంతా సుజాత మీదే వుంది.

సుజాత రాకపోతే ఎంత బావుంటుంది! సుజాత వచ్చేబస్సు బోల్తా పడితే!

ఇంక సుజాతంటూ వుండనే వుండదు.... అయినా సుజాతంటే తన కెందుకింత ఈర్ష్య? సుజాత ఏం చేసింది? సుజాత అందమే ఇంతవరకు తెచ్చింది? దాని అందాన్ని చూస్తే ఈయనేకాదు ఎవరు చూసినా దాసులవుతారు. సుజాతను చూడగానే ఈయన మారిపోరుకదా.... సుజాతకు లొంగిపోరుకదా.... ఇలానే నిముష నిముషానికి గొణుక్కోసాగింది మంజుల.

ప్రతిరోజులా కాకుండా మంజుల ఉదాసీనంగా ఉండటం ఎంత ఆలోచించినా అర్థంకాలేదు చంద్రానికి. మరోమారు అడగాలని అనుకున్నా మంజుల ఎంతమాత్రం జవాబు చెప్పదని తెలిసిపోయింది. కొన్ని విషయాల్లో మంజుల చాలా మొండిది. తన కిష్టం లేని పని ఎంత అవసరాల్లోనైనా చెయ్యదు. చివరికి చంద్రం ఎంత బ్రతిమాలినా సరే వినదు. అందుకే అటువంటి పనులు మంజుల చెవులక్కూడా సోకనీయకుండా గప్‌చిప్‌గా చేసుకుపోతాడు.

బెడ్ లైటు ఆర్పబోతుంటే మంజుల తడి చేతులు కొంగుతో తుడ్చుకుంటూ గదిలోకి వచ్చింది. అప్పటికే ఫాను గాలి గది నిండా వ్యాపించి అలిసిపోయిన మంజులకు చెప్పలేనంత హాయి నిచ్చింది. చంద్రం వైపు తిరిగి, ఏదైనా అంటాడేమోనని చూసింది. కాని అతను కళ్ళు మూసుకుని ఒక పక్క ఒరగటం చూసి మెల్లగా లైటు ఆర్పి తనూ మంచంమీద ఒరిగింది.

* * *

అనుకున్న రోజు రానే వచ్చింది.

మంజుల కాస్త తెల తెల్లవారకుండగానే నిద్రలోంచి లేచి కూర్చుంది.

బాతురూంలో కెళ్ళి బ్రష్ చేస్తుండగా వీధి తలుపు ఎవరో కొట్టినట్టు చప్పుడైంది. పాలవాడేమో! అనుకుంటూనే తలుపు తీసింది.

మంజుల గుండాగినంత పనైంది.

చిరునవ్వుతో సుజాత నిల్చుంది!

మంజుల మొహం నిండా నవ్వు నింపుకుని సుజాత చేతిలోని చిన్న సూట్‌కేసు అందుకుని —"లోపలికి రావే. నీకోసమే చూస్తున్నా. అయినా ఇంతత్వరగా వస్తావనుకోలేదు....!!" అంటూ సూట్‌కేసును ఓ చోటుంచి సుజాతను ఆపాదమస్తకం చూస్తూ వుండిపోయింది.

చంద్రబింబంలాంటి మొహం, పెడల్పయిన కళ్ళు, ముత్యాల్లాంటి పలువరుస, వెన్నెల విరిసినట్లు చల్లని చిరునవ్వు.... ఎంత దాచుకుందామన్నా దాగని అవయవాల సొంపు, మోకాళ్ళను దాటిన వాలు జడ .... దీన్ని చూస్తుంటే తనకే మనస్సు చెదరిపోతోంది కదా? మగవాడు ఎలా వూరుకుంటాడు? దీని క్కాబోయే వాడు ఎంత అదృష్టవంతుడో....!

"అబ్బ అప్పుడెంత సన్నగా వుండేదానివే? ఇప్పుడు చాలా లావుపడ్డావ్. అయినా ఇప్పుడే అందంగా వున్నావే. అలా ఎంత అనకూడదనుకున్నా అనకుండా వుండలేకపోయింది.

"పోవే అంతా అలాగే అంటున్నారు" అంది అదోరకంగా నవ్వుతూ. మంజులకు ఇంకా సుజాత మొహం వైపే తనివితీరా చూడాలని వుంది. కాని అప్పుడే వచ్చిన దాన్ని మొహమైనా కడుక్కోకుండా నిలబెట్టటం తెలివితక్కువ పని అన్పించి—

"రావే. మొహం కడుక్కో. కాఫీ తెస్తాను" అంది వంటింట్లోకి పోతూ.

ఆమెకూడా ఎదురు మాట్లాడక బ్రష్ పట్టుకుని బాత్‌రూం వైపు వెళ్ళిపోయింది.

"ఉ.... ఇప్పుడు చెప్పు. అసలు ఇప్పుడెందుకు వచ్చావ్? ఏమీ అనుకోవద్దు. అడుగుతున్నాను" అని కాఫీ తాగుతూ మంజుల అడిగింది. సుజాత అద్దంలో మొహం చూసుకుంటోంది. మంజుల ప్రశ్న విని అద్దంలోంచి మొహంతిప్పి టేబుల్‌మీది కాఫీ కప్పు అందుకుంది. కాఫీ కొద్దిగ తాగి,

"ఎందుకు వచ్చానా? రావటమే కాదు. ఈ వూళ్ళోనే కొన్ని రోజులుంటాను" అంది.

ఆ మాటకు మంజుల ఒక్కమారు తుళ్ళి పడినట్టు అయింది. సుజాత కాఫీ తాగుతూ సన్నటి పెదాలను తడుపుతోంది. ఆ తడి పెదవులు కిటికీలోంచి పడుతున్న ఎండకు మిలమిల మెరుస్తున్నాయి. అప్పటికే చంద్రం నిద్రలోంచి లేచివచ్చి సరాసరి వీళ్ళ ముందుకు వచ్చి నిల్చున్నాడు. చంద్రాన్ని చూసి వాళ్ళిద్దరు టక్కున లేచి నిల్చున్నారు. మంజుల రెండడుగులు వేసి భర్తకుదగ్గిరగా వచ్చి—"ఇది నా స్నేహితురాలు సుజాత." అని చెప్పింది. చంద్రం గట్టిగా నవ్వుతూ—

"బలే దానివే, నాకు గుర్తులేదనుకున్నావా? అప్పుడు....అప్పుడు మన పెళ్ళికికూడా వచ్చిందికదూ...." అంటూ సోఫాలో కూలబడ్డాడు. చంద్రం ధోరణి చూస్తుంటే మంజులకు వళ్ళు మండుకొచ్చింది. అతనికి కాఫీ తేవడంకోసం లోపలకు వచ్చింది.... కాఫీ వేడిచేస్తోందన్న మాటేగాని మనస్సంతా అటేవుంది. చంద్రం ఏదో అడుగుతున్నాడు. సుజాత పగలబడి నవ్వుతోంది. ఒక్కమారు గుండెలు ఎందుకో మండినట్టు అన్పించింది. చేతిలోని కప్పు క్రింద పడబోయింది....గట్టిగా పట్టుకుని మెల్లగా అడుగులువేస్తూ గదిలోకి వచ్చి చంద్రానికి కాఫీ అందించింది.

సోఫాలో కూర్చుంటూ మంజుల సుజాతవైపు చూసింది. సోఫాకు తల ఆనించి జడ గుండెలమీద పడట్టుగా వేసుకుని కూర్చుంది. పల్చనిచీర కొంగు క్రిందకు జారిపోతూంటే మృదువుగా పైకి తోసుకుంటూ మంజులవైపు చూస్తోంది. అలా ఆమె చూస్తున్నప్పుడల్లా మంజుల అసహ్యంతో మొహం మాడ్చుకునేది.

"మాశావా, మంజూ! సుజాత మనింట్లో వుండటానికి మనకేమైనా అభ్యంతరమా? నువ్వే చెప్పు...."

పరధ్యానంలో వున్న మంజుల వులిక్కిపడింది. వెంటనే సుజాత మొహంలోకి చూస్తూ— "అవునవును. మాకేం అభ్యం

# ఆశ

ఉరుముతున్న కవిత్వం
కురుస్తుంది పిడుగులు
ఊరేగే ఉద్యమం
చేరుతుంది గమ్యం

కత్తులు నూరుతున్నా కవిత
మెత్తగానే వుండవచ్చు
నెత్తుటి కందుగానే ఎప్పుడూ
కొత్తతరం జనించక తప్పదు.

పువ్వులు కలలో కూడా
నవ్వలేవు విషపు నవ్వులు
జవ్వనం మంచికి నడుం కడితే
ఎవ్వరూ మూయలేరు తలుపులు

నిన్నలో బ్రతుకుతున్న వాళ్ళు
ఎన్నడూ వినరు వర్తమానం
రేపుకోసం తపించేవాళ్ళు
చూపిస్తారు కొత్త ద్వారం.

ఆరుద్ర

తరం?" లేని నవ్వు తెచ్చిపెట్టుకుని గబగబా ఆ మాటలు అనేసింది. మరి ఒక్క క్షణం కూడా కూర్చోలేకపోయింది. వంట తయారుచేయాలన్న మిషతో లోపలకు వచ్చేసింది.

ఎంతయినా ఆడదేకదా! ఒక పరాయి మగాడితో మాట్లాడటానికి సిగ్గెందుకు వెయ్యదు? ఎంత చదువుకున్నదయితే? ఎంతవరకు మాట్లాడాలన్నదీ తెలీదు? తనే అందగత్తెనని అహంకారం! అవయవాలు కన్పించేలా బట్టలుకట్టి ఎదుటి మనిషిని లోబరుచుకోవటం కూడా గొప్పతనమేనా? ఛీ. ఛీ. ఇటువంటి వాళ్ళతో ఒక్క క్షణం కూడా కలిసి గడపలేం.... కూరలు తరుగుతూ సుజాత గురించే ఆలోచిస్తోంది. అప్పుడప్పుడు చంద్రం మీద కూడా చెప్పలేనంత కోపం వస్తోంది. సుజాతకు బుద్ధి లేకపోతే ఈయనకేనా వుండొద్దా? తను వున్నదన్న సంగతే మరచిపోయారు. ఒక ఆడది అందంగా కన్పిస్తేచాలు కాళ్ళుకూడా పట్టుకోటానికి వెనుకాడరు. ప్రతి క్షణం నా వెనక తిరిగే ఈయననేనా తన్ని వదిలి సుజాత ముందు గంటలు గడిపేది? వాళ్ళు ....వాళ్ళుఏం మాట్లాడుకుంటున్నారో .... కళ్ళతో ఏం చెప్పుకుంటున్నారో...., ఈ మహాతల్లి ఎప్పుడు కదులుతుందో ఈ ఇంట్లోనుంచి. లోపలనుంచి గట్టిగా విన్పించిన వాళ్ళిద్దరి నవ్వుకు తుళ్ళిపడింది మంజుల. బియ్యం కడగటం పూర్తిచేసి స్టౌవ్ మీదపెడ్తుంటే...

"మంజూ" అంటూ చంద్రం లోపలికి వచ్చాడు. ఆ పిలుపు వింటూంటే శరీరమంతా అసహ్యంతో నిండిపోసాగింది. తలెత్తి అతని మొహంలోకి చూడాలంటేనే ఏదోలా అన్పిస్తోంది. గరిటతో అన్నం కలుపుతూ నిల్చుంది. చంద్రం దగిరగా వచ్చి "ఏం చేస్తున్నావ్?" అని మళ్ళీ అడిగాడు.

"కన్పిస్తోందికదా. ఇంకా అడగటం ఎందుకూ?" కఠినంగానే జవాబిచ్చి ఏదో పనిమీద పెరట్లోకి వచ్చింది. చంద్రం కూడావస్తూ,

"ఎందుకు మంజూ ఇలా వున్నావ్? నా మీద కోపం వచ్చిందా ...." అని భుజాలు పట్టుకుని తనవైపుకు లాక్కున్నాడు. మంజులకు ఏడుపు వచ్చినంత పనైంది.

"ఛ! దీని కూ్కాడా కోపమేనా? ఏదో వాళ్ళకాలేజి గొడవలు చెబ్తుంటే వింటూండిపోయాను....సరేగాని ఏంచేశావ్? ఏదైనా పిండివంటకూడా వండకూడదూ...."

"నాకంత ఓపికలేదు." విసురుగా అక్కడనుంచి లోపలికి వచ్చేసింది.

చంద్రం ముందుగానే భోంచేసి, ఆఫీసుకు తయారయి నిల్చున్నాడు. మంజుల లోపలనుంచి కర్చీఫ్ తెచ్చిచ్చింది.

"సాయంత్రం రడీగా వుండండి. మంచి ఇంగ్లీషు సినిమా వచ్చింది" అంటూ వెళ్ళిపోయాడు. వెంటనే మంజుల, సుజాత ఏమీ చెప్పలేదు. ఆ తరువాత సుజాత స్నానంచేసి వచ్చాక మంజుల భోజనానికి పిల్చింది.

* * *

"అదేమిటి, ఇంకా తయారుకాలేదూ?" అంటూ మంజులను చూస్తూనే లోపలికి వచ్చాడు చంద్రం.

మంజులకసలు సినిమాకు వెళ్ళాలని లేదు. ఒకప్పుడయితే చంద్రం పదంటే సరే అనేది. కాని ఇప్పుడు సుజాతకూడా వుంది. సుజాతనుకూడా తీసుకుని వెళ్ళాలంటే మనస్సే ఒప్పలేదు. ఎంత స్నేహితురాలయితే మాత్రం తమిద్దరిమధ్య రావటమా? ఇలా ఎప్పుడూ జరగకూడదు. ఉదయం చంద్రం చెప్పివెళ్ళినప్పటినుంచి ఇలాగే అనుకుంటోంది. చంద్రం కాఫీకని వంటింట్లోకి వచ్చినప్పుడు చెప్పింది:

"సినిమాకు నేను రాను —" అని చంద్రానికి ముందు అర్థంకాలేదు. తీక్షణంగా మంజులవైపు చూశాడు.

"ఏం? ఎందుకని రావు? ముగ్గురికీ టిక్కెట్లు తీసేశాను. ఇప్పుడేం చెయ్యమంటావ్?"


కోపంతో చంద్రం కనుబొమలు పంకర్లు తిరిగాయి.

"ఎలా అయినా నువ్వు రావలసిందే. లేకపోతే...." అంటూ ఒక్కమారు ఆగిపోయాడు. మంజుల అతను ఏం చెప్పబోతున్నాడోనని చెవులు నిక్కపొడుచుకుని వినసాగింది. అంతలోనే అతను ఆ వాక్యం పూర్తిచెయ్యకపోవటంతో_

"చెప్పండి ఆపేశారేం?" దుఃఖాన్ని గుండెల్లో పూడ్చుకుంటూ అతని కళ్ళల్లోకి చూసింది.

"నేనూ సుజాత వెళ్తాం అనవసరంగా వేస్టయిపోతాయి మరి."

చంద్రం అలా అంటూంటే మంజులకు కన్నీళ్ళు ఆగలేదు. భర్తకు కన్నీళ్ళు కన్పించనీయకుండా త్వరత్వరగా పెరట్లోకి వచ్చేసింది. తనివిదీరా కాస్సేపు ఏడ్చి



# బొమ్మరిల్లు

## తాతయ్యా గుర్రం

ఆకలేస్తోందమ్మా
అని నేను రాగానె
అప్పుడే ఆకలా
అని కేకలేస్తావు.

నేడో రేపో తాత
వస్తాడు అన్నావు
తాతయ్యా రాగానె
నిన్ను కొట్టిస్తాను.

తాతయ్యాపై నేను
గుర్ర మెక్కేస్తాను
ఛల్ ఛల్లు అంటూనె
వాకిట్లో తిరుగుతా!

తాతయ్యతో నేను
ఆడుకుంటా చూడు
ఆటల్లో తాతనే
ఓడించి వేస్తాను.

తాతయ్య నాకెన్నొ
కథలు చెబుతాడు
చాకొలెట్లులు పెట్టి
జోకొట్టుతాడమ్మ!

మధునాపంతుల
మీనాక్షిదేవి,
పద్మావతీదేవి

## ఆడ మనసు

మొహం నీళ్ళతో కడుక్కుంది.... లోపలకి వచ్చేసరికి చంద్రం ఏదో మాట్లాడుతున్నాడు....

"ప్లీజ్ నువ్వైనా రా సుజాతా...."

"మంజుల రాకుండా నేను వస్తే ఏం బావుంటుంది చెప్పండి."

'మరేం చెయ్యమంటావ్.రానంటోంది.'

"సరే! మంజులతో చెప్పి వస్తాను...." సుజాత నిల్చున్న మంజుల ముందుకు వచ్చింది. మంజుల టవల్‌తో మొహాన్ని తుడ్చుకుంటూ వెంటనే సుజాతవైపు చూసింది.

"నువ్వెందుకు రావు మంజులా?" అనడిగింది సుజాత.

మంజుల జవాబు చెప్పలేదు. మళ్ళీ అడిగింది....

ఈ సారి మంజులకు బాగా కోపం వచ్చింది. ఎఱ్ఱగా ఆమె వైపు చూస్తూ— "నేనెందుకు? వెళ్ళండి మీరిద్దరూ" అనేసి గబగబా వంటింట్లోకి వచ్చేసింది.

తర్వాత ఏమయిందో! గదిలోకి వచ్చేసరికి ఇద్దరూ లేరు.... మంజులకు దుఃఖం ఆగలేదు. గోడకు జారబడి వెక్కి వెక్కి ఏడ్చింది... భోజనం చెయ్యకుండా అలాగే దిండులో మొహం దాచుకుని ఏడ్వసాగింది.

ఈయన ఎందుకిలా మారిపోయారు? తను లేకుండా ఎప్పుడైనా బయటకి కదిలారా? తనంటే ఎప్పుడైనా ఇలా నిర్లక్ష్యం చేశారా? తను ఎంత బాధ పడుతుందోననయినా ఆలోచించరేం? ఒక అందమైన ఆడదాని ముందు తమ గొప్పలు చూపించుకోవడం కూడా నేర్చుకున్నారు...... తన గుండెల్లో ఇంత మంటను రగిలిస్తున్న సుజాత ఒక ఆడదేనా?

ఈ సుజాత రాకపోతే ఇంత క్షోభకు గురయ్యేదాన్నా? పండులాంటి తన సంసారంలో నిప్పులుపోసి తన కళ్ళముందే.... తన భర్తతో స్వేచ్ఛగా తిరుగుతోంది. సుజాతలాంటి చీడపురుగులు ఇంకా ఈ ప్రపంచంలో ఎంతమంది ఉన్నారో....జీవితం నాశనం కావటానికి ఇంతకన్నా ఏం కావాలి?

వాళ్ళిద్దరూ ప్రక్క-ప్రక్కన కూర్చుంటారు....ఒకళ్ళ భుజాలు ఒకళ్ళకు తగుల్తునే వుంటాయి....నవ్వించే సీన్లు కన్పిస్తే ఇద్దరూ పగలబడి నవ్వుకుంటారు....భగవాన్! ఎంత చిత్రమైన మార్పు? తన స్థానంలోనే మరో ఆడది....

మంజులకు మెలుకువ వచ్చేసరికి చంద్రం, సుజాత వంటింట్లో భోంచేస్తున్నారు. మధ్యమధ్యలో సుజాత గరిటల్ని చప్పుడు చేస్తోంది. అప్పుడప్పుడు గాజుల చప్పుడుకూడా విన్పిస్తోంది.

"ఈ బీరకాయకూర చెయ్యొద్దని ఎన్నిసార్లు చెప్పినా వినదు. ఏడుస్తుందని తినాల్సివస్తుంది ...." అంటున్నాడు చంద్రం.

"నిజమే బాబూ. ఈ కూరంటే నాకూ చచ్చేంత రోత"

"సరేగాని, రేపు వంట నువ్వు చెయ్యి ఎలా వుంటుందో చూస్తాను...."

వీళ్ళిద్దరి సంభాషణలు వింటుంటే చంద్రంమీద చెప్పలేనంత కోపం బుసల్లా పొంగుకు వస్తోంది.

ఛీ. ఛీ. ఇటువంటి మగవాడికి భార్య అవటం కంటే చస్తే నయం. తక్షణమే ఈ ఇంట్లోంచి పారిపోతే....? ఉహూ. అందులో వీళ్ళిద్దర్నీ విడిచి అసలు పోకూడదు. సుజాతకు తగిన శాస్తి తర్వాత చేస్తాను....అనుకుంటూ నిద్రకోసం గింజుకోసాగింది.

* * *

"రేపు వెళ్ళిపోతున్నాను మంజులా—" చంద్రం ఆఫీసుకు వెళ్ళిపోగానే సుజాత మెల్లగా మంజుల వున్న గదిలోకి వస్తూ అంది.

మంజుల వెనక్కి తిరిగి చూడలేదు.

"రేపే కాదు. ఇప్పుడే వెళ్ళిపో....మా ఇద్దర్నీ మా సంసారాన్ని చూశావుగా. వెళ్ళు. ఇంకెప్పుడూ రావద్దుకూడా. ఇటువంటివి కథల్లో, సినిమాల్లో చూస్తున్నప్పుడు నమ్మేదాన్ని కాదు. కాని ఇప్పుడు నిజాన్ని కళ్ళతో చూశాను. భార్యాభర్తలు విడిపోటానికి ఇంకతన్నా ఆస్కారం వేరే అక్కర్లేదు...."

"మంజులా", వంటింట్లోకి విసురుగా పోతున్న మంజులను గట్టిగా పిల్చింది సుజాత.

"నువ్వింకా పసిపాపవే అనుకుని ప్రవర్తించావో, ఏమనుకుని ప్రవర్తించావో నీ మనస్సునే అడిగితెలుసుకో నీలాటి ఆడవాళ్ళకు మగవాళ్లు చాలా తేలిగ్గా లొంగిపోతారు."

"నన్ను కాస్త అర్థంచేసుకో మంజులా"

"ఇంకేమీ అర్థంచేసుకో అక్కరలేదు. నువ్వింకా ఇక్కడే వున్నావంటే నావారు నాకు కాకుండా అయిపోతారు."

"మంజులా, ఇంతేనా నువ్వు నన్ను అర్థంచేసుకుంది?"

సుజాత స్వరం దుఃఖపూరితమైంది.... వెంటనే కన్నీరు ఏకధారగా ప్రవహించసాగినయి.

మంజుల ఇంకా వంటింట్లోనే వుంది. అన్నం కలుపుతూ అంది—"నేను అమాయకురాలిని కనకే ముందే నీ సంగతి

గ్రహించలేకపోయాను. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నువ్వు...." ఇంకా ఏదో అంటూనేవుంది. సుజాత గదిలోకివచ్చి సూట్‌కేసులో ఆరీఆరని బట్టలు కుక్కేసి దేనికోసమో అలమారా వెదికి ఒక తెల్ల కాగితం అందుకుని ఏదో వ్రాసింది. మరోమారు చదువుకుని మడత పెట్టి టేబులుమీద వుంచింది. దుఃఖం కట్టలు తెంచుకునివస్తోంది. అద్దంలో ఒక్కమారు మొహం చూసుకుని చప్పుడు కాకుండా బయటకువచ్చింది!

ఆయన వచ్చినంతవరకూ వెళ్ళదేమో! అవును మరి, ఆయనకు చెప్పకుండా ఎలా వెళ్తుంది? ఆయన రావాలి. స్టేషన్‌లో దింపాలి. అప్పుడు! వెళ్తుంది, అమ్మగారు. మంజులింకా వంటింట్లోనే కూర్చుని వంకాయలు తరుగుతోంది.

ఈ మగవాళ్ళు ఎంత త్వరగా మారిపోతారు?

తనకంటే సుజాతే ఎక్కువైపోయింది ఈ రెండు రోజుల్లో! ఇంకో నెలరోజులాగితే ఆయన సుజాతను రెండో పెళ్ళి కూడా ఒప్పేసుకుంటారేమో! ఏమో? ఎవరేం చెప్పగలరు? ఒక్క రోజులోనే మారిపోయే మగవాళ్లు వున్నారు....

ఇలా ఆలోచించుకుంటూ పోతున్న మంజులకు సుజాత హఠాత్తుగా గుర్తుకు వచ్చింది. లోపల ఏం చేస్తోందో అని వున్న చోటునుంచి లేచి బయటకు వచ్చి గదిలోకి తొంగిచూసింది.

గదంతా ఖాళీ! ఎక్కడా సుజాత వున్న అలికిడిలేదు. అరగంట క్రితం ఆ గదిలో టేబుల్ మీద సుజాత అద్దం, దువ్వెన, పాండ్స్ స్నో సీసా వుండేవి. ఇప్పుడు కన్పించలేదు.

మంజులకు గుండె గట్టిగా కొట్టుకోసాగింది.

వీధిలోకి గబగబా వచ్చి గేటు ముందుకు వచ్చి ఆగిపోయింది. గేటు దగ్గిరగా వేసుంది.... చంద్రం ఆఫీసుకు వెళ్ళాక తనే గేటుకు గడియవేసింది. ఇప్పుడు గడియతీశారు. వెళ్ళిపోయింది... పీడాపోయింది! మళ్ళీ మంచి రోజులు వచ్చాయ్ తనకు అనుకుంటూ లోపలకు వచ్చి తలుపు వేసుకుంది....

మంజులకు ఇప్పుడెంతో ఆనందంగా వుంది. మనస్సు పురివిప్పిన మయూరంలా నాట్యం చెయ్యసాగింది. రెండు రోజుల నుంచి మనస్సు బాగోక నీళ్ళు పొయ్యక పోవటంతో వాడిపోయింది సన్నజాజి చెట్టు. చిన్ని బక్కెటునిండా నీళ్ళు తెచ్చి పోసి తీగలను సవరించ సాగింది... పెరట్లోనుంచి గదిలోకి వచ్చింది మంజుల.

అప్రయత్నంగా టేబుల్‌మీద వున్న కాగితం మీద పడ్డాయి మంజుల చూపులు. వెంటనే టేబుల్ దగ్గిరకు వచ్చి తడి చేతుల్తోనే కాగితాన్ని అందుకుంది....

అక్షరాలు గజిబిజిగా వున్నాయి...

"మంజులా."

రెండేళ్ళ క్రితం నీ పెళ్ళి అని వినగానే ఎంతో సంతోషంతో నీ పెళ్ళికి వచ్చాను. హఠాత్తుగా నువ్వెందుకో మారిపోయావు. ఎంత ఆలోచించినా నీలో మార్పును అర్థం చేసుకోలేకపోయాను— చంద్రంతో చనువుగా తిరిగినంత మాత్రాన చంద్రాన్ని నా వాడ్ని చేసుకుంటానేమో నని భయపడ్డావ్ కదూ! నీ భర్తను నీనుంచి విడదీసి నీకు ద్రోహంచేసేంత మూర్ఖురాలి ననుకున్నావా. మంజులా.... నువ్వు అనుకుంటున్నట్లు నేనుఅవివాహితురాల్నేం కాను.... ఆ టేబుల్‌మీద లావుపాటి పుస్తకంలో నా పెళ్ళి ఫొటో వుంది చూడు!

"మంజులా, ఇప్పటికైనా నామీద నీకున్న అనుమానం కోపం పోతాయికదూ!"

—సుజాత

"సుజాతా".... చేతిలోని ఫొటోపడేసి గట్టిగా కేక వేసింది. అంతా అయోమయంగా వుంది. కళ్ళు తెర్చుకుని కాస్సేపు శిలా ప్రతిమలా నిల్చుండిపోయింది.

భగవాన్! నన్నెప్పటికైనా క్షమించగలవా తండ్రీ! ఒక అమాయకురాలిమీద నేనే అపనిందవేసి అవమానించాను. ప్రతి చిన్న విషయానిక్కూడా నేనే వుడికిపోతూ మూర్ఖురాలిగా ప్రవర్తించాను.... ఇంట్లో మనిషిని నా చేతుల్తో నేనే గెంటివేశాను. నాలాంటి పాపాత్మురాలిని ఎప్పుడూ క్షమించ వదయ్యా అంటూ మంజుల ఏడ్వసాగింది. సుజాత ఎదురుగా వుంటే ఆమెకాళ్ళమీదపడి క్షమాపణచెప్పు కొని ఆమె చేతుల్తో తన కన్నీళ్ళను తుడిపించుకోవాలనిపించింది.

సుజాత ఎంత బాధపడ్తుందో కదా? ఈ పాటికి బస్సుకూడా రడీగా వుంటుంది. వెళ్ళిపోయి వుంటుందికూడా!

సాయంత్రం అయిదు గంటలవరకూ మంజుల పచ్చిమంచినీళ్ళయినా ముట్టుకోలేదు. మనస్సు బలమైన గాయంతగిలినట్టు పచ్చి పుండులా తయారయింది. నిముష నిముషానికి—

ఛీ. ఎంతపని చేశాను. పాపిష్టిదాన్ని— అని అనుకోసాగింది.

ఆరుగంటలు అవుతూంటే చంద్రం ఆఫీసునుంచి వచ్చాడు. వస్తూనే మంజులను గట్టిగా పిలుస్తూ గదిలోకి వచ్చి చేతిలోని ప్యాకెట్టును విప్పసాగాడు.

మంజులకిదంతా స్పష్టంగా విన్పిస్తోంది. కాని గదిలోకి మాత్రం రాలేదు.

"సుజాత ఏది మంజులా" అని వంటింట్లోకి వచ్చాడు. మంజులకు భయం వేసింది భర్త మొహంలోకి చూడాలంటే. తల దించుకునే— "వెళ్ళిపోయింది" అంది.

"అదేం? రేపు వెళ్తానని కదా చెప్పింది".

మంజుల మళ్ళీ మాట్లాడలేదు. చంద్రం చప్పున మంజులకు దగ్గిరగా వచ్చి "ఏం జరిగింది మంజూ, చెప్పు. ఏం జరిగింది?" ఆత్రంగా అడిగాడు. మంజుల తలెత్తేసరికి కళ్ళనిండా నీళ్ళు నిండి బుగ్గలమీద పడి కారసాగాయి.

"నన్ను క్షమించండి...." అని వెనక్కి తిరిగి గోడకానుకుని ఏడ్వసాగింది.... చంద్రం పిచ్చివాడిలా చూడసాగాడు. హఠాత్తుగా మంజుల చేతిలోంచి పడ్డ కాగితాన్ని తీసుకుని ఆశ్చర్యంగా చదవసాగాడు.

"మంజూ ఎంత పని చేశావ్. మంజూ నువ్విలా వుండటానిక్కూడా ఇదేనా కారణం? సుజాత నాతో చనువుగా వున్నంత మాత్రాన ఎంత అనుమానపడ్డావ్? మీ ఆడవాళ్ళంతా ఇంతేనేమో! ఇంత చిన్న విషయానికే భరించరు కదా........" కాగితాన్ని చేతుల్తో నలుపుతూ మంజులవైపు చూడసాగాడు. మంజుల చీరకొంగుతో కన్నీళ్ళు తుడ్చుకుంటోంది.

"అప్పుడు నా స్థానంలోనే మీరుంటే ఎంత బాధ పడేవారో మీకే తెలిసేది...." కొద్దిసేపటికి మెల్లగా అంది. చంద్రం ఆమె మాటలు విన్పించుకోనట్టు దగ్గిరగా వచ్చి తడితో అందంగా మెరుస్తున్న కళ్ళను చేత్తో తుడుస్తూ. "అసలు ఇదంతటికీ కారణం ఎవరో తెలుసా? నేను. నేనే ఇలా చేశాను...." అన్నాడు.

"ఏమిటీ మీరంటున్నది? మీరంటున్నది నిజమేనా?" అనడిగింది.

"అవును, నిజమే! నీ మనస్సు ఎలాంటిదో మరోమారు తెల్సుకోవాలని ఉడుకుమోతుతనంలో నువ్వేలా వుంటావో చూద్దామని...."

"ఎంతపని చేశారండి. అనవసరంగా సుజాతను ఎంతో బాధపెట్టాను" అంది. దుఃఖపూరితంగా మంజుల.

"పర్వాలేదులే. నేను ఉత్తరం వ్రాసి పడేస్తాను" అంటూ కన్నీళ్ళు తుడ్చి దగ్గిరకు తీసుకున్నాడు చంద్రం. ★

